# మనసు పూలతోటగా...

— వి. హైమా శేఖర్



"వెన్నెల ఆకాశం, నక్షత్రాలూ, పూలూ, తేనే, ప్రకృతీ – యివన్నీ చాలా బావుంటాయి కదూ?" – అడిగింది ఆమె.

"అవును. వీటితోపాటు స్పందించే హృదయం, భావుకతను పంచే మనసూ వున్న స్నేహితురాలి సమక్షం యింకా యింకా చాలా చాలా బావుంటుంది" అన్నాడతను.

ఆమె క్షణం చలించి, "అంటే?!" – అంది.

అతను కాస్త ఆమె వైపు కదిలి తన గుండెలోని ఆర్తిని ఆమె కళ్ళనీలిమలోకి ఒలికిస్తూ –

"అర్థం కాలేదా?" –. అని అడిగాడు.

ఆమె ఓ నిముషం దీర్ఘంగా అతన్ని చూసి, తన కుడిచేతిని ఎత్తి నుదిటిపై చేరిన ముంగురులను వెనక్కు నెట్టుకుంది.

ఆమె ఆ చర్యకు –

ఆమె నుదుటిపైన ముంగురులకూ –

ఆమె ఎదపైన పవిటకూ స్థానభ్రంశము కలిగి – అందమైన అందమేదో జారి, అతని కనుపాపల వలలో చిక్కుకుంది. గాలి ఘనీభవించగా – "విహంగీ! నువ్వు... రవివర్మ కుంచె నుండి జారిపడిన 'విలాసవతివి' కాదు కదా?" – అని అడిగాడు, వివశత్వంతో. నిజమే. ప్రశ్న నిశ్చయంగా అతని సౌందర్యకాంక్షా హృదయం నుండే జనించింది. ఆమె తనలోని 'స్కాలరును' ప్రక్క

## "ది షోల్ ఆఫ్ 'ఉమెన్' లివ్స్ ఇన్ లవ్."

తనలో జనిస్తున్న నిట్టూర్పుని అణచుకుని, దృష్టి మరల్చుకుంది.

అక్కడ... ఆ సాయంత్రపు వేళ ఆ ప్రాంతంలో వాళ్ళిద్దరే వున్నారు. వారి కెదురుగా అనంతమైన జలరాశి. అలలు పందెం వేసుకున్నట్లున్నాయి. 'అతడు ఆమెకేమ్మవుతాడు?' – అనే విషయంలో.

ఆమె తదేకంగా చూస్తోంది సముద్రపు అలల్ని రీసర్చి స్కాలరులా.

మనసుతోటలో ప్రేమపరిమళం పుట్టవలసినచోట గువ్వలు గూళ్ళు కట్టవు కదా? ఆమెలో ఇప్పుడు కాదు, చాలా కాలము క్రితమే ఉద్భవించిన ప్రశ్న.

"విహంగీ! మౌనమెందుకూ?" – అతను అడిగాడు ఆర్తిగా. అతను కాస్త గంభీరంగా వుంటాడు, అన్నమాట నిజమే. అది అందమో... ఆకర్షణో తెలియదుకానీ, "అలసిన స్త్రీ మనసు కోరుకునేది అటువంటి వ్యక్తి సమక్షంలోనే" – అన్న విషయం ఒకటి అతన్ని చూసిన తర్వాతే స్ఫురిస్తుంది ఏ స్త్రీకైనా. ఇప్పుడామె కూడా ఆ స్థితిలోనే వుంది. 'ఇది చేజారబోతున్న స్వర్గమా? ఏమో! తను అతనికి ఒట్టి స్నేహితురాలుగానే మిగిలిపోతుందా?' – ఆమెకా ఆలోచనే భరించలేనట్లుగా తలను విదుల్చుకుంది. అయినా విడువని ఆ ఆలోచనను మనసు నుండి తుడిపివేయటం చేతకాక – కునెట్టి సముద్రపు అలలపై నుంచి తన చూపును వెనక్కు లాక్కుని, అతని హృదయానికి... తన హృదయాన్ని అర్పించుకున్నట్లుగా చూస్తూ –

'అవునో ... కాదో' అన్నట్లుగా కనురెప్పలను కదల్చి –


'రవివర్మ' కాదు 'నీ' సౌభాగ్యవతిని అవుతానో.. కాదో నాకు తెలియట్లేదు హృదయ్" అంది.

సముద్రంపై అలల సందడి హెచ్చింది అతని హృదయంలో కూడా. ఆమెను చేజార్చుకోవటం అతనికిష్టంలేదు. అలాని చేపట్టటానికి ఎన్నో సంశయాలు. అతనికా క్షణంలో 'తనమీదే తనకే' కోపం కలిగింది. 'నేనో ఫూల్‌ని. నిజంగానే' అనుకున్నాడు. ఓసారి ఆకాశం వేపు, మరోమారు సముద్రం వైపూ చూసాడు. మరలా ఆకాశం వైపు చూసాడు, ఆకాశపు వైశాల్యాన్ని కొలుస్తున్నట్టుగా. తిరిగి సముద్రంవైపు – సముద్రపు లోతుని అంచనా వేస్తున్నట్లుగా. గమనిస్తున్నా విహంగి వస్తున్న ఉక్రోషాన్ని అదుపుచేసుకుంటూ –

"నీ పర్సనాలిటీకి ఆ ఏక్షన్ మేచ్ కాలేదు హృదయ్" అంది గంభీరంగా.

"నిజమే. కానీ ఏం చేయనూ. నువ్వేమో పీకమీద కత్తిపెట్టి అడిగినట్లు అడుగుతున్నావ్. నాకేమో –" అతను ఆగాడు.

"ఊ. నీకు? చెప్పు. నన్ను పెండ్లిచేసుకోవటం యిష్టం లేదు. అలాని వదలనూ లేవు.




అవునా? ఆకాశాన్ని అందుకోలేని సముద్రంలా – సముద్రంలో కలిసిపోలేని ఆకాశంలా, అయినా ఒకరి ఎదుట ఒకరు అలానే ఎప్పటికీ నిలిచినట్లుగా మనం కూడా ఎప్పుడూ యిలానే వుండిపోవాలని కదూ నీ వుద్దేశం?" కోపంగా కాదు ప్రశాంతంగానే అడిగింది. అతనామె ముఖాన్నే చూస్తున్నాడు తదేకంగా.

రెండు మల్లి ఆకుల మధ్య విరియబోయే మల్లి మొగ్గలా వుంటుంది విహంగి. ఈ అందం అందరు ఆడపిల్లల్లానే పెండ్లిచేసుకుని, పిల్లల్ని కని, వారి పోషణలో తన్నితాను నిర్లక్ష్యపరుచుకుంటే? ఆ సౌందర్యమంతా వాడిపోతుంది. తరువాత ఇహ ఆమెలో మిగిలేదేవిటి?

తొలి జామున విరిసీ

మలి జామున మురిసీ

తెలవారి వాడిపోయే మల్లెపూల చందము కాదా ఈ అందం?

సౌందర్యానికి ఇంత అపచారమా? లేదు. తను భరించలేడు. "విహంగీ... విహంగీ... ప్లీజ్ నువ్వు నా కోసము, యిలానే – యిలాగే వుండిపోకూడదా?" "ఏవిటి నువ్వంటున్నది హృదయ్?" – అంది. 'అయితే నిజమే. తన ఆలోచనలు. ఇతను మంచివాడు. మోసగాడు కాదు. చాలా సంస్కారవంతుడు కూడా. కొత్తయినా లేకితనం లేని హీమాన్. అయినా ఏం లాభం? నేను నింగిలోని జాబిల్లిని. నువ్వు వెన్నెలవు. మనకు అనుభవాలు వద్దు. వాడిపోని, నలిగిపోని, వన్నెతరగని వెన్నెల్లా ఎప్పటికీ మరెప్పటికీ యిలానే వుండిపోదాము. మన ప్రేమ చెదిరిపోకూడదు. నీ అందం వాడిపోకూడదు – అనే తత్వమితనిది! ఎలా? ఎలా యితన్ని ఆ బలమైన ... స్థిరమైన అభిప్రాయాల నుండి మార్చుకోవటం? – ఆమె మనసులో ఆలోచిస్తోంది తీవ్రంగా. తీవ్రాతి తీవ్రంగా.

"నిజం విహంగీ. నువ్వంటే నా ప్రాణం. నీ అందం అపురూపం. దానికి ఆరాధకుణ్ణి నేను. అందరిలా మనమూ . పెండ్లి చేసేసుకుని, ఆ సంసార సాగరంలో మునిగిపోతే –

పిల్లలూ... బరువులూ... బాధ్యతలూ... బంధువులూ... యిలా అందరూ అన్నీ కలసి మన ప్రేమనూ, నీ ఈ సౌందర్యాన్ని నశింపచేయరా? చెప్పు??" – అలా అతను అడుగుతుంటే అమాయకంగా, నిర్మలంగా వుండే పసిపాపలా కన్పిస్తున్నాడు. అతను ముద్దుగా ముద్దొస్తుంటే –

వెంటనే దగ్గరకు లాక్కుని హృదయానికి హత్తుకోవాలనిపిస్తోంది ఆమెకు. 'నో... నాన్నా. నువ్వు నా బంగారువు. నిన్ను వదులుకొనే ప్రశ్నే లేదు. కాకపోతే కొత్త సహనంగా... ఓర్పుతో నిరీక్షించి, నిన్ను నీ అభిప్రాయాల నుండి మార్చి, నా

– మిగతా 76వ పేజీలో




ఈ దిగువ ప్రశ్నలకు సమాధానములను పోస్టుకార్డుపై వ్రాసి 7 రోజులలోగా పంపండి.

(1) భారతదేశంలో ఓటు వేయుటకు వయస్సు: ----------------
21 సం./ 18 సం.

(2) భారతదేశంలో అతి ప్రాముఖ్యంగల మత ప్రదేశం: ----------
తిరుపతి/ వైష్ణదేవి

(3) భారతదేశంలో అతి ప్రాముఖ్యంగల కొండ ప్రాంతం: ---------
ఊటీ/ డార్జిలింగ్

(4) నూతనముగా ఎన్నుకోబడిన ప్రభుత్వం పూర్తి కాలం ఆఖరి వరకు పరిపాలిస్తుందా? --------------------------
అవును/ కాదు

Send Your entry to: **CHOICE INDIA** (716)
S-3 ANKUR ENCLAVE, DELHI - 110 094




### బుద్ధ మోక్షం

టీచర్: బుద్ధుడు మోక్షం ఎక్కడ పొందాడు?


విద్యార్థి: ఈ ప్రశ్న బుద్ధుడ్నే అడగాలి. నన్ను అడిగితే నాకేం తెలుస్తుంది.



### దొంగ అల్లుడు

మల్లికార్జున్: ఏమిటి కృష్ణయ్యా, మీ 'అల్లుడు' గుమ్మంనుంచి రాకుండా కిటికీలోంచి దూరి వస్తున్నాడేం?

కృష్ణయ్య: గతంలో దొంగతనాలు చేస్తుండేవాడు. అదే అలవాటు ప్రకారం అలా వచ్చాడంతే.



### శోభనం

కనకమ్మ: ఏమిటి మీ అమ్మాయికి శోభనం పట్టపగలే ఏర్పాటుచేస్తున్నారా? మరీ విడ్డూరంగా వుందే.

వరమ్మ: మా అల్లుడు నైట్ డ్యూటీలు చేసి చేసి రాత్రుళ్ళు ఇంట్లో వుండడం లేదు. అందుకని పగలే...

### మీరే సార్

టీచర్: ఏనుగుతొండం చూస్తే నీకేం గుర్తువస్తుంది?

గోపీ: వినాయకుడు.

టీచర్: వినాయకుడి బొజ్జని చూస్తే...

గోపీ: మీరే సార్.

—ముద్దా రమణమూర్తి

వాణ్ణి చేసుకుంటాను" ఆమె మనసులో స్థిరంగా అనుకుంది.

"హృదయ్! నువ్వు నన్ను పెండ్లిచేసుకోకుంటే నా అందం చెక్కుచెదరకుండా వుండిపోతుందని ఎలా అనుకుంటున్నావ్?"

"ఏం? కాదా?" – అతను అనుమానంగా అడిగాడు.

"వయసు పెరిగేకొద్దీ శరీర లావణ్యం తరిగిపోతుంది హృదయ్. నీకైనా కూడా. ఈనాటి అందం రేపటికి వుండదు. ప్రాముఖ్యత ఎప్పుడూ శరీరానికి కాదు మనసుకి ఇవ్వాలి. నిజమైన అందం శరీరం మీద కాదు, మనసులో వుంటుంది. అది మన ప్రవర్తనా... సంస్కార రూపంలో వుంటుంది. చూడవలసినదీ, కోరుకోవలసినదీ ఆ అందాన్ని హృదయ్. వయసు తాలూకు అందం వంశాభివృద్ధి కోసం. మనసు తాలూకు అందం సౌఖ్యంగా ఈ జీవన యాత్రను సాగించటానికి పనికివస్తాయి. అందుకే చూడు మన

● ● ● ● ● ● ● ● ● ● ● ● ● ●

### శ్రీకృష్ణుడు

టీచర్: నీకు భారతం వల్ల అర్థమైన నీతి ఏమిటి?

విద్యార్థి: శ్రీకృష్ణుడు అన్ని అబద్ధాలు చెప్పి దేవుడయినాడు.. అందుకని నేను జీవితంలో అన్నీ అబద్ధాలు చెప్పాలని నిర్ణయించుకున్నాను సార్.

—ముద్దా విజయలక్ష్మి

● ● ● ● ● ● ● ● ● ● ● ●

పెద్దవారు 'అబ్బాయి... అమ్మాయి గుణవంతులు అవునా? కాదా?' అంటూ ఆరాతీస్తారు. ఎందుకనుకున్నావ్?" – నీవే యోచించుకో అన్నట్లుగా ఆమె చెప్పడం ఆపింది.

"అమ్మాయిగారూ! మల్లెమాల. ఇయ్యాల మీకు స్పెషల్‌గా తెచ్చాను" పన్నెండేళ్ళ పిల్లవాడు, రోజూ అలా పూలుతెచ్చి నిహాంగిస్తూ వుంటాడు.

"ఈ రోజు స్పెషల్ ఎందుకురా?" – అని పర్సు నుండి రెండు రూపాయిలు తీసి వాడికిచ్చి, పూలను తీసుకుంటూ అడిగింది.

"ఇయ్యాల సందిరి మల్లిపూలు పట్టుకొచ్చిందండి మాయమ్మ. నూండి కాడ పొడుగ్గా వుండి బావున్నాయి కదండీ?" అన్నాడు.

"అరే నీకూ అందాలు తెలుస్తున్నాయే!! ఎంత అందంగా వున్నా రేపటికి వాడిపోవలసినదే కదరా?" అంది.

"అవునుకోండి. రేపటికి మల్లీ కొత్త మొగ్గలు వత్తాయి కదండీ. రేపొత్తానండే" – అంటూ వెళ్ళిపోయాడు బుట్టలోని పూలతో.

"చక్కటి అందమైన మల్లెపూల చెండు. నిజంగానే ఈ రోజు చాలా బావున్నాయ్ కదూ హృదయ్"

– అంటూ మూల నుంచి కొన్ని మల్లెమొగ్గలను వేరుచేసి, అతని షర్టు జేబులోకి జార్చింది.

"ఏయ్. ఎందుకూ?"

"రాత్రి నిటిని నీ మంచంపై, తల ప్రక్కన పెట్టుకుని పడుకో. మరునాటికి నీకో నిజమైన జీవిత సత్యాన్ని తెలియజేస్తాయి."

"ఏమనీ?"

"అదీ నేనే చెప్పాలా? ఏ అందమైనా యింతే స్వాప్నికుడా. కాలం కరిగేకొద్దీ వాడిపోతుంది మాలానే.. అంటాయి, వాడిపతనంతో."

"నా కర్థమయింది" – అన్నాడతను సౌందర్యపు పొరలను తప్పిస్తూ.

"మరిలే... వెళ్దాం" – అందామె లేస్తూ, తన కుడిచేయి అందిస్తూ.

సరిగ్గా అప్పుడే –

వారికి కొద్ద దూరంలో ఆడుకుంటున్న పిల్లల తాలూకూ బంతి ఎగిరి వచ్చి అతని ఒళ్ళో పడింది. చాలా చిన్ని పిల్లలు. ఇద్దరూ ముద్దుగా, ముచ్చటగా వున్నారు. వాళ్ళ అమ్మా-నాన్నలు బంతిని విసురుతుంటే – వాళ్ళు బుడిబుడి నడకలతో పరుగెడుతూ వెళ్ళి ఆ బంతిని పట్టుకుని తీసుకువెళ్ళి తల్లిదండ్రుల కిస్తున్నారు అదీ ఆట.

"సారీ అండీ పిల్లల కోసం బంతి విసిరితే వచ్చి మీ ఒళ్ళో పడింది".

ఆ పిల్లల తండ్రి హృదయ్‌కి చెప్పాడు.

కొద్ద దూరంలో ఆమె తన పిల్లలిద్దర్నీ చెరో చేత్తో పట్టుకుని "సారీ " అన్నట్లు చూస్తోంది. తల్లిలానే పిల్లలిద్దరూ చాలా అందంగా వున్నారు. అందంగా, ఆరోగ్యంగా వున్న ఆ కుటుంబాన్ని చూస్తున్న హృదయ్ ఎదలో ఓ వెలుగు.

తన చేతిలోని బంతిని అతనికిచ్చివేస్తూ –

"పర్వాలేదులెండి. పిల్లలు చాలా బావున్నారు" అన్నాడు హృదయ్.

"వాళ్ళ మదర్ పోలికలు" – అతను గర్వంగా చిన్నగా అలా అంటుంటే – అతని ముఖంలో వెలిగే సంతృప్తి – నిండుతనం.

హృదయ్‌కి తన జేబులో వున్న మల్లెమొగ్గలు తెల్లవారి చెప్పబోయే సత్యానికన్నా ఎక్కువగానే – ఆ అపరిచిత కుటుంబం అప్పుడే ఆ క్షణంలోనే అసలైన జీవిత సత్యాన్ని, ధర్మాన్నీ తెలియపరిచినట్లు గ్రహించి –

అసంకల్పితంగా నిహంగి చేయి పట్టుకుని, గుప్పెట బిగించుకుని ఆమెతోపాటుగా – ఆ ఇసుకలో – ఆ సముద్రతీరాన్ని దాటుతూ ముందుకూ – సహజీవన బాటవైపు–

మనసును పూలతోటగా మార్చుకుంటూ–

వెళ్తున్న ఆ జంటను చూస్తున్న అలలకు అర్థమైంది, వారు ఒకరికి ఒకరు ఏమయ్యేదీ.

XXX

ది పోల్ ఆఫ్ హ్యూమన్ లివ్స్ ఇన్ లవ్ ♦